https://srivaddipartipadmaker.org/

శ్రీ మహాగణాధిపతయే నమః    శ్రీ గురుభ్యోనమః    శ్రీ మహాసరస్వత్యై నమః





శ్రీ ప్రణవపీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని

బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు

అందించిన జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య విరచితమైన

# శ్రీ గణేశ భుజంగ స్తోత్రం

## ఫలశ్రుతి

1. అసాధారణమైన ఈ స్తోత్రం భార్యాభర్తల మధ్యలో కీచులాటలు ఎక్కువైపోతున్నప్పుడు తొమ్మిది (9) చతుర్థీ (చవితి) తిథులలో అనగా వరుసగా చవితి వచ్చినప్పుడల్లా, పారాయణం చేసినా, విన్నా భార్యాభర్తల మధ్యలో ఐకమత్యం వస్తుంది.
2. భయంకరమైన సంకటాలు చుట్టుముట్టినప్పుడు, అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ స్తోత్రాన్ని పారాయణం చేసుకుంటే తిరుగులేని ఫలితం వస్తుంది.
3. విడిచిపెట్టకుండా ప్రతి శుక్లపక్ష చతుర్థినాడు ఈ స్తోత్రాన్ని విన్నవారికి సంపదలు లభిస్తాయి.
4. ఉద్యోగం కావాలనుకున్నవారు 40 రోజుల పాటు ఈ స్తోత్రాన్ని వినండి, పారాయణం చెయ్యండి, ఉద్యోగం వచ్చి తీరుతుంది.
5. గణేశాలయంలో ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు ఈ స్తోత్రం వింటే, భూప్రదక్షిణ చేసిన ఫలితం లభిస్తుంది.
6. అద్దె ఇళ్ళ బాధ భరించలేకపోతున్నప్పుడు, స్వగృహం కావాలనుకున్నప్పుడు లేదా ఒక మంచి ఇంట్లో కొంతకాలం పాటు సుఖంగా ఉండాలనుకున్నప్పుడు ఈ స్తోత్రాన్ని 27 రోజుల పాటు 3 పూటలా వినండి లేదా పారాయణం చెయ్యండి. ఇలా అనేక శుభాలను ప్రసాదిస్తూ జాతకదోషాలు తొలగించే స్తోత్రమిది.
7. భయంకరమైన జాతకదోషాలు తొలగాలంటే ఈ స్తోత్రం 90 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వినాలి, అప్పుడు జాతకాలలో శుభఫలితాలు రావడం మొదలుపెడతాయి.
8. విదేశీయానం చెయ్యాలనుకున్నవారు 9 రోజులపాటు 3 పూటలా విడిచిపెట్టకుండా ఈ స్తోత్రం విని, చివరి రోజున గణపతికి ప్రదక్షిణ చెయ్యాలి. అప్పుడు వీసా లభించి విదేశాలకు వెళ్ళి సుఖంగా ఉంటారు.

రణత్క్షుద్రఘంటానినాదాభిరామం
చలత్తాండవోద్దండవత్పద్మతాళం ।
లసత్తుందిలాంగోపరివ్యాళహారం
గణాధీశమీశానసూనుం తమీడే ॥ 1 ॥

ధ్వనిధ్వంసవీణాలయోల్లాసివక్త్రం
స్ఫురచ్ఛుండదండోల్లసద్బీజపూరం ।
గళద్దర్పసౌగంధ్యలోలాళిమాలం
గణాధీశమీశానసూనుం తమీడే ॥ 2 ॥

ప్రకాశజ్జపారక్తరత్నప్రసూన-
ప్రవాళప్రభాతారుణజ్యోతిరేకం ।
ప్రలంబోదరం వక్రతుండైకదంతం
గణాధీశమీశానసూనుం తమీడే ॥ 3 ॥

విచిత్రస్ఫురద్రత్నమాలాకిరీటం
కిరీటోల్లసచ్చంద్రరేఖావిభూషం ।
విభూషైకభూషం భవధ్వంసహేతుం
గణాధీశమీశానసూనుం తమీడే ॥ 4 ॥

ఉదంచద్భుజావల్లరీదృశ్యమూలో-
చ్చలద్భ్రూలతావిభ్రమభ్రాజదక్షం ।
మరుత్సుందరీచామరైః సేవ్యమానం
గణాధీశమీశానసూనుం తమీడే ॥ 5 ॥

స్ఫురన్నిష్ఠురాలోలపింగాక్షితారం
కృపాకోమలోదారలీలావతారం ।
కళాబిందుగం గీయతే యోగివర్యైః
గణాధీశమీశానసూనుం తమీడే ॥ 6 ॥

యమేకాక్షరం నిర్మలం నిర్వికల్పం
గుణాతీతమానందమాకారశూన్యం ।
పరం పారమోంకారమామ్నాయగర్భం
వదంతి ప్రగల్భం పురాణం తమీడే ॥ 7 ॥

చిదానందసాంద్రాయ శాంతాయ తుభ్యం
నమో విశ్వకర్త్రే చ హర్త్రే చ తుభ్యం ।
నమోఽనంతలీలాయ కైవల్యభాసే
నమో విశ్వబీజ ప్రసీదేశసూనో ॥ 8 ॥

ఇమం సంస్తవం ప్రాతరుత్థాయ భక్త్యా
పఠేద్యస్తు మర్త్యో లభేత్సర్వకామాన్ ।
గణేశప్రసాదేన సిద్ధ్యంతి వాచో
గణేశే విభౌ దుర్లభం కిం ప్రసన్నే ॥ 9 ॥

ఇతి శ్రీ మచ్ఛంకరాచార్య కృత శ్రీ గణేశ భుజంగమ్ ll

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు    బలం గురోః ప్రవర్ధతాం    సమస్త లోకాః సుఖినో భవంతు

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial